క్లుప్తంగా

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



శివనేనిగూడెం ప్రభుత్వ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గోంగ్రా మహేందర్‌రెడ్డి, ఓబీసీ ప్రెసిడెంట్ ఎడ్ల మహాలింగంయాదవ్, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ గంగాపురం లింగస్వామి, దాదే ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాధారంకలాన్ వాసికి ‘గేట్’లో 698వ ర్యాంకు



సత్యధీర్‌శర్మ

శాలిగౌరారం: మండలంలోని మాధారంకలాన్ గ్రామానికి చెందిన పులి రామకృష్ణ, కవిత దంపతుల కుమారుడు సత్యధీర్ శర్మ శనివారం వెలువడిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్) ఫలితాల్లో ఆలిండియా 698వ ర్యాంకు సాధించాడు. సత్యధీర్ శర్మ మంచి ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

వాహనాల తనిఖీ



శాలిగౌరారంలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ ఐలయ్య, పోలీస్ సిబ్బంది

శాలిగౌరారం: లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలోని గురుజాల –నకిరేకల్ ప్రధాన రోడ్డుపై ఎస్‌ఐ ఐలయ్య నేతృత్వంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. నిత్యం మండలంలోని 365వ నంబర్ జాతీయ రహదారితో పాటూ ప్రధాన రోడ్లపై వాహనాల తనిఖీ చేపట్టనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని, గ్రామాల్లో బెల్టు దుకాణాలు నిర్వహించొద్దని హెచ్చరించారు. సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదును వెంట తీసుకు పోవద్దని సూచించారు.

నకిరేకల్ ఆస్పత్రిలో మొక్కలు నాటిన వైద్య సిబ్బంది



నకిరేకల్ ఏరియా ఆస్పత్రిలో మొక్కలు నాటుతున్న వైద్య సిబ్బంది

నకిరేకల్: కాయకల్ప కార్యక్రమంలో భాగంగా నకిరేకల్‌లోని ఏరియా ఆస్పత్రి ఆవరణలో శనివారం వైద్య సిబ్బంది మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్లు శ్రీనాథ్‌నాయుడు, శోభ, వెంకటరమణ, కృష్ణవేణి, సునీత, సిబ్బంది యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గంతోనే సమస్యలు పరిష్కారం



లోక్‌అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మున్సిఫ్ కోర్టు జడ్జి షేక్ ఆరిఫ్

నకిరేకల్: రాజీ మార్గంతోనే చాలా సమస్యలు పరిష్కారమవుతాయని నకిరేకల్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్ సూచించారు. మున్సిఫ్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటే కక్షిదారులు ఇరువైపులా గెలిచినట్లు అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా 209 క్రిమినల్, సివిల్, ఇతర కేసులను పరిష్కరించారు. బ్యాంక్ కేసుల్లో 1303 మంది రాజీపడ్డారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి, లోక్‌అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా గాయత్రీ యజ్ఞం

చండూరు: పట్టణంలోని మార్కండేయ ఆలయంలో శనివారం గాయత్రి యజ్ఞాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం కర్నాటి ఫౌండేషన్ చైర్మన్ కర్నాటి విద్యాసాగర్, కరుణశ్రీ దంపతులు అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉభయ దేవాలయాల ట్రస్ట్ కమిటీ చైర్మన్ కోమటి వీరేశం, ఆలయాల కమిటీ చైర్మన్ రావిరాల నగేష్, పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, ఉపాధ్యక్షులు జూలూరు ఆంజనేయులు, పున్న ధర్మేందర్, గంజి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన ‘డబుల్’ ఇళ్లు

- భైరవునిబండ గ్రామంలో 30 డబుల్ బెడ్‌రూం ఇళ్లలో కొందరు పాగా
- అన్యాయానికి గురవుతున్న అర్హులైన నిరుపేదలు



ఆక్రమణకు గురైన డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవే..

శాలిగౌరారం: మండలంలోని భైరవునిబండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీకి నోచుకోకపోవడంతో ఆక్రమణకు గురయ్యాయి. ఇళ్ల నిర్మాణం పూర్తయినా పేద ప్రజలకు సొంతింటి కల నెరవేరకుండా పోయింది. 2016లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు శాలిగౌరారం మండలంలోని ఆకారం, అడ్లూరు, తక్కెళ్లపహాడ్, భైరవునిబండ, గురుజాల, రామాంజాపురం గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు స్థలాన్ని అన్వేషించారు. గురుజాల, రామాంజాపురం గ్రామాల్లో ఎంపిక చేసిన స్థలం రాతిబండ ప్రదేశం కావడంతో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఆకారంలో 40 ఇళ్లు, అడ్లూరులో 50, తక్కెళ్లపహాడ్‌లో 28, భైరవునిబండలో 30 ఇళ్లు నిర్మించేందుకు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. కానీ అడ్లూరు, ఆకారం గ్రామాలలో ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగానే మిగిలిపోగా.. తక్కెళ్లపహాడ్, భైరవునిబండ గ్రామాలలో 2019లోనే కాంట్రాక్టర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసినప్పటికీ నాటి ప్రభుత్వం ఇళ్ల పంపిణీ మాత్రం చేపట్టలేదు.

30 డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఆక్రమణ..

భైరవునిబండ గ్రామంలో నిర్మించిన 30 డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేసేందుకు ఇటీవల ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరక రెండు నెలల క్రితం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. దీంతో మొత్తం 250 దరఖాస్తులు రాగా.. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి 60 మందిని అర్హులుగా గుర్తించారు. అందులో కేటగిరీల వారీగా కేటాయింపులు జరిపిన తర్వాత ప్రజల సమక్షంలో డ్రా పద్ధతిలో ఇళ్లు కేటాయించేందుకు అధికారులు సన్నాహాలు చేశారు. ఇంతలోనే గ్రామంలో రాజకీయ ఆధిపత్య పోరుతో గ్రామస్తులు కొందరు ఇళ్లను ఆక్రమించి నివాసముంటున్నారు. దీంతో గ్రామంలో అర్హులైన నిరుపేదలు అన్యాయానికి గురయ్యారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన డబుల్ బెడ్‌రూం ఇళ్లను స్వాధీనం చేసుకొని అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శిథిలమైన ఇంట్లో ఉంటున్నాం



“మాకు శిథిలావస్థకు చేరిన రేకుల ఇల్లు తప్ప మరెలాంటి స్థిరాస్తులు లేవు. ఇద్దరు కొడుకులతో కలిసి కుటుంబ సభ్యులమంతా ఒకే ఇంట్లో ఉంటున్నాం. కూలీ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నాం. ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్‌రూం ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాం. కానీ మా గ్రామంలో పలుకుబడి ఉన్నవారు ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆక్రమించారు. ప్రభుత్వమే మాలాంటి పేదోళ్లకు న్యాయం చేయాలి.

– షేక్ అనీఫా, భైరవునిబండ

ఇళ్లను స్వాధీనం చేసుకుంటాం



“భైరవునిబండ గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను కొందరు గ్రామస్తులు ఆక్రమించిన విషయం వాస్తవమే. ప్రస్తుతం డబుల్ బెడ్‌రూం ఇళ్లు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. ఇళ్ల పంపిణీకి సంబంధించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు కార్యాచరణ చేపట్టాం. ఇళ్లను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇళ్లను స్వాధీనం చేసుకుంటాం. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశాం.

– మహ్మద్ అన్వర్ హుస్సేన్, తహసీల్దార్, శాలిగౌరారం

నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



నకిరేకల్: లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, చిట్యాల: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు అండగా నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజవర్గ పరిధిలోని 44 మందికి మంజూరైన రూ.17.32 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలు దశలవారీగా అమలులోకి వస్తున్నాయన్నారు. త్వరలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, నకిరేకంటి ఏసుపాదం, లింగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన బోయ నర్సింహకు మంజూరైన రూ.60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేశారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ..

నకిరేకల్, నార్కట్‌పల్లి: అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్, నార్కట్‌పల్లిలో ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వెంకటరమణ, కార్యదర్శి మజ్జిగ సునీత తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం మండలంలో..

శాలిగౌరారం: మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన మేడె అంజమ్మకు రూ.28వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అందజేశారు. అనంతరం వంగమర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బెల్లి వీరభద్రయ్య కుమార్తె వివాహానికి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మాధారంకలాన్ ఎంపీటీసీ సభ్యుడు నోముల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

చలి వేంద్రం ప్రారంభం..

నకిరేకల్: పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నకిరేకల్‌లోని మెయిన్ సెంటర్‌లో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, వాసవీ క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ, క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్, కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్‌, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షుడు బ్రహ్మదేవర రాంమోహన్ రావు, వీర్లపాటి నర్సింహారావు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి



మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్: బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి నల్లగొండ ఎంపీగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున పార్టీ నాయకులందరూ సైనికుల్లా పనిచేసి భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషిచేయాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీ ఎంపీలు గెలిస్తేనే కేంద్రం ఎక్కువ నిధులు వచ్చి జిల్లా అభివృద్ధి చెందుతుందని ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల నరసింహారెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, కంకణాల నివేదిత పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కేతేపల్లి: రేపటి నుంచి మొదలుకానున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి, కేతేపల్లి గ్రామాల్లో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేతేపల్లి పరీఓఅ కేంద్రంలో 243 మంది, చెరుకుపల్లి పరీక్షా కేంద్రంలో 146మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఆయా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్‌లుగా భిక్షమయ్య, యోగీశ్వర్ డీఓలుగా జెల్లా రమేష్, తీగల డేవిడ్ వ్యవహరించనున్నారు.

లెప్రసీ సర్వే బిల్లులు చెల్లించాలి

మర్రిగూడ: గతంలో చేసిన లెప్రసీ సర్వేకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించాలని శనివారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు సీహెచ్‌సీ వైద్యుడు ప్రణయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల నుంచి లెప్రసీ సర్వేకు సంబంధించిన బిల్లులు ఇవ్వలేదని, ఇప్పటికైనా బిల్లులు చెల్లించి ఆశ కార్యకర్తలను ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏర్పుల పద్మ, పగడాల బాలమణి తదితరులు ఉన్నారు.

ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దహనం



క్లాక్ టవర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నల్లగొండ టూటౌన్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల సమయంలో తెలంగాణ ఆడబిడ్డను బీజేపీ ప్రభుత్వం కావాలని వేధింపులకు గురిచేస్తుందని విమర్శించారు. ఈడీ అధికారులు ఎన్నిసార్లు పిలిచినా విచారణకు సహకరించిన కవితను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కై కవితను అరెస్టు చేశాయని ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసినా ఆ పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, భోనగిరి దేవేందర్, కనగల్ ఎంపీపీ కరీం పాషా, నాయకులు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, మాలె శరణ్యారెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, యామ దయాకర్ పాల్గొన్నారు.

మేరు సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం



సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మేరు సంఘం సభ్యులు

నల్లగొండటౌన్: రాష్ట్రంలో మేరు కులస్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు గాను మంత్రివర్గం ఆమోదం తెలుపడంతో శనివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో మేరు సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు నామ రాంప్రసాద్ మాట్లాడుతూ.. మేరు కులస్తులు చిరకాల కోరికను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాపర్తి వెంకటేశ్వర్లు, కోశాధికారి కొవ్వూరి శ్రీనివాస్, పొనగంటి కిరణ్‌కుమార్, టంగుటూరి సుధాకర్, యాదగిరి, నర్సింహ, ఆంజనేయులు, మహేష్, ప్రకాష్, జయంతి, పద్మ, సంధ్య, శేఖర్, రాజేష్, రామన్న, జానీబాబా, రాము పాల్గొన్నారు.

ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

- డీఈఓ భిక్షపతి



ఛాయా సోమేశ్వరాలయంలో హాల్‌టికెట్లు అందజేస్తున్న డీఈఓ భిక్షపతి

రామగిరి(నల్లగొండ): పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని డీఈఓ భిక్షపతి అన్నారు. శనివారం ట్రస్మా ఆధ్వర్యంలో పానగల్లులోని ఛాయా సోమేశ్వరాలయంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఆశీర్వాద పూజా కార్యక్రమానికి డీఈఓ హాజరై మాట్లాడారు. విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా ఒకటికి రెండుసార్లు చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జీవీ రావు, రాష్ట్ర నాయకుడు గంట్ల అనంతరెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, మట్ట చెన్నయ్యగౌడ్, ఎండీ అజీజ్, గొట్టిపర్తి చంద్రశేఖర్, పాముల అశోక్, హాలియా శ్రీనివాస్, అరోరా వెంకట్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



నార్కట్‌పల్లి: అమ్మనబోలు అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

మునుగోడు: మండలంలోని కిష్టాపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద శనివారం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ సభ్యుడు భీమనపల్లి సైదులు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మంజుల, సుజాత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి: మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి పాల్గొని మాట్లాడారు. బాలింతలు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలతో పాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. కార్యకమంలో అంగన్‌వాడీ టీచర్లు, కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత



పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు

నల్లగొండటౌన్: ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చైతన్య జూనియర్ కళాశాల సౌజన్యంతో శనివారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని జేబీఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్, నిర్మల్‌రెడ్డి, బొజ్జ కిరణ్‌కుమార్, నాగిరెడ్డి, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, సంపత్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, రూప, రేణుక, ప్రతిమ, రత్నమాల, కొండన్న, సునీల్‌కుమార్, సిద్ధు, చందు తదితరులు పాల్గొన్నారు.

ప్రవస్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ప్రవస్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ కవితాగిరిధర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రదీప్ సామేల్, గౌతమ్, నరసింహ, శ్రీకాంత్, ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అభిమానులతో కలిసి హోటల్‌లో టీ తాగిన ఎమ్మెల్యే



టీస్టాల్ వద్ద టీ తాగుతున్న సామేల్

శాలిగౌరారం: తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ శనివారం మండలంలోని పెర్కకొండారం గ్రామం వెళ్తూ మండల కేంద్రంలోని రాజస్తాన్ టీస్టాల్ వద్ద ఆగి అభిమానులతో కలిసి టీ తాగారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మండల కేంద్రానికి వచ్చిన ప్రతీసారి ఇక్కడే టీ తాగేవాడినని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా టీస్టాల్ యజమాని భీమారామ్ రాజస్తాన్ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యేను సన్మానించారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్

కేతేపల్లి: వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ అన్నారు. శనివారం కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు తాగునీరు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించడంతో పాటు పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి వాటికి మరమ్మతులు చేపట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. అదేవిధంగా కుక్కలు, కోతుల దాడిలో గాయపడిన వారికి అవసరమైన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి రైతుల ఇబ్బందులు తొలగించాలన్నారు. అంతకుమందు వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. సమావేశంలో తహసీల్దార్ ఎస్. మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు బొజ్జ సుందర్, ఎ. వెంకన్న, ఎడ్ల సంధ్య, బడుగుల రవీందర్, డి. నర్మద, గాజుల ప్రమీల, మండల వైద్యాధికారి అర్చన, ఏఓ బి. పురుషోత్తం, వివిధ శాఖల ఏఈలు మౌనిక, గాబ్రియేల్, పశువైద్యాధికారి మల్లేష్, ఈజీఎస్ ఏపీఓ సురేందర్ పాల్గొన్నారు.

సభ్యులు లేక వెలవెల



జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్థాయి సంఘం సమావేశంలో అధికారులు తప్పించి ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి



భవిష్యత్ ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ హరికృష్ణ

నార్కట్‌పల్లి: విద్యార్థులు ఇష్టంతో చదవాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్ ప్రణాళిక పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10వ తరగతి తర్వాత చేయాల్సిన పలు కోర్సులపై అవగాహన పెంచేలా ఈ పుస్తకాలను రూపొందించి ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్, ఉపాధ్యాయుడు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌రెడ్డి



కేతేపల్లి: యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెం గ్రామానికి చెందిన మేరెడ్డి ప్రవీణ్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కె. శివసేనారెడ్డి జారీ చేసిన నియామక ఉత్తర్వుల కాపీని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శనివారం ప్రవీణ్‌రెడ్డికి అందజేశారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చిట్యాల: పట్టణంలో ఆదివారం ఉదయం 7:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చిట్యాల ట్రాన్స్‌కో ఏఈ రవీందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపడుతుండటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

బీజేపీ పట్టణ కార్యవర్గం నియామకం

నల్లగొండ టూటౌన్: బీజేపీ నల్లగొండ పట్టణ నూతన కార్యవర్గాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి శనివారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా బద్దం నగేష్, గాలి శ్రీనివాస్, పగిడి మహేష్, ఉపాధ్యక్షులుగా మంగిలి పల్లి కిషన్, చర్లపల్లి గణేష్, దాసరి సాయికుమార్ అక్కెనపల్లి బలరాం, బైరు సత్తయ్య, ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పగిడోజు హైమావతి, కోశాధికారిగా నారని శ్యాం, కార్యదర్శులుగా దాసరి ఈశ్వర్, పోకల దశరథ, టంగుటూరి శ్యాం, సురిగి మహేష్, మిర్యాల యాదగిరి, ప్రసాద్ రాథోడ్, కోట నాగరాజుతో పాటు మరికొందరిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

దర్వేశిపురం ఆలయం వద్ద వేలం

కనగల్: మండల పరిధిలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద వాహనాలకు బొట్లు పెట్టే హక్కు కోసం శనివారం బహిరంగ వేలం నిర్వహించారు. దర్వేశిపురం గ్రామానికి చెందిన కాసర్ల వెంకటమ్మ ఏడాది కాలానికి గాను రూ.9,20,016తో బొట్లు పెట్టే హక్కును దక్కించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి జల్లేపల్లి జయరామయ్య, ఆలయ చైర్మన్ అలుగుబెల్లి నరసింహారెడ్డి, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ పోరాటంతోనే అంగన్‌వాడీలకు ఒక్క పూట బడులు

నల్లగొండటౌన్: సీఐటీయూ చేసిన పోరాటాల ఫలితంగానే వేసవి దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలను ఒక్క పూటే నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు పి. నాగమణి, కార్యదర్శి బి. పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమతో ఐక్యంగా పోరాడిన అంగన్‌వాడీలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

నిర్దేశించిన సమయంలోనే మద్యం విక్రయించాలి

మునుగోడు: ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం మద్యం దుకాణాలు తెరిచి ఉంచి మద్యం విక్రయాలు కొనసాగించాలని చండూరు సీఐ వెంకటయ్య సూచించారు. శనివారం ఆయన మునుగోడు పోలీస్ స్టేషన్‌లో మద్యం దుకాణాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. బెల్టు దుకాణాల నిర్వాహకులకు మద్యం విక్రయించొద్దని, ఎవరైనా విక్రయించినట్లు తెలిస్తే ఆ మద్యం దుకాణం లైసెన్స్ రద్దుకు సిఫారసు చేస్తామన్నారు. అంతేకాకుండా మద్యం కొనుగోలు చేసిన వ్యక్తులకు వెంటనే బిల్లు ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఎస్‌ఐ సీహెచ్. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నకిరేకల్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో శనివారం మహిళా ఉపాధ్యాయులను నవ్య క్లబ్ అధ్యక్షురాలు కందాల శోభాశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షురాలు కదారి అనిత, సంఘం ప్రతినిధులు కొండ లక్ష్మి, ఉదయశ్రీ, శ్రీవాణి, నవత, పద్మ, లీలా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు భూపతి సైదేంద్ర గౌడ్ తండ్రి సోమయ్య ఇటీవల మృతిచెందాడు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శనివారం వల్లాల గ్రామానికి చేరుకుని సోమయ్య చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, నాయకులు గుండా శ్రీనివాసులు, మామిడి సర్వయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.